


సుఫల www.aksharamtelugudaily.com

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 30, ఆగస్టు 2024 పేజీలు : 3


# పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- పరిశుభ్రతను పాటిస్తూ, దోమల నియంత్రణ చేయాలి
- సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** పరిశుభ్రతను పాటిస్తూ, దోమల నియంత్రణ చేయాలని, సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, తిరుమలాయపాలెం మండలం అజ్మీరా తాండ గ్రామంలో పర్యటించి, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నుండి రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ గ్రామంలో కాలినడకన తిరుగుతూ, డ్రైనేజీ, రోడ్డు ప్రక్కన ఉన్న వ్యవసాయ బావి, చెరువు ప్రక్కన పొలాల్లో ఉన్న త్రాగునీటి బావి, గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, వైద్య శిబిరంలో మందులు అందుబాటులో ఉంచి, ప్రజల్లో భయాన్ని తొలగించాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, త్రాగునీరు వేడిచేసి చల్లార్చి త్రాగడం, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు, దోమల నియంత్రణ పై ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. రోడ్డు ప్రక్కన ఉన్న వ్యవసాయ బావికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, రక్షణ చర్యలపై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. డ్రైనేజీలు, భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా గ్రామ చెరువుకు నీరు వెళ్లే కాలువలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. చెత్తా చెదారం తీసి, శుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి బావి నీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

2లో..



# రూ.79.40 లక్షలతో ఆస్పత్రి ఆధునీకరణ

- త్వరలో పనులు ప్రారంభిస్తాం
- త్వరలో డయాలసిస్ యూనిట్‌ని అందుబాటులోకి తెస్తాం
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నాను
- విధుల పట్ల నిర్లక్ష్యం తగదు
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్షరం న్యూస్: 79.40 లక్షల డీఎంఎఫ్ట్ నిధులతో పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధునీకరణ పనులుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు, అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని లికొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులి తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగుల వద్దకు వెళ్లి అన్ని వార్డులు కలయ తిరుగుతూ

మిగతా3 లో..



- రాజకీయ పలుకుబడితో చక్రం తిప్పుతూ అక్రమాలు
- 1970కి పూర్వమే ప్రభుత్వ వేలంలో భూములు కొన్నాం అని నకిలీ పత్రాల సృష్టి
- ప్రభుత్వ భూముల్లో కీలక నేతలు మకాం, వెంచర్లు చేసి గిరిజన చట్టాలకు తూట్లు

## 1/70 ఏజెన్సీ యాక్ట్‌లో..

# బడా బాబుల బహుళ అంతస్తులు

కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనిలో గిరిజనేతరులు 1/70యాక్ట్‌ను తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలను తూట్లు పొడిచి.. చుట్టాలైన అధికారులతో కలిసి విచ్చల విడిగా బహుళ అంస్తులు కట్టేస్తున్నారు. దీనికి ఉదాహరణ విద్యానగర్ కాలనిలోని కొన్ని షాపింగ్ మాల్ లు మరియు మరో జాతీయ పార్టీ నేత కడుతున్న బహుళ అంతస్తు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అక్రమ కట్టడాలు 1/70యాక్ట్ కు విరుద్ధంగా కడుతున్న బహుళ అంతస్తులు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ గిరిజనేతరులవే అని తెలిసినా అధికారులు మాత్రం ఏవి మాకు కనబడట్లేదుగా, మా దృష్టికి రాలేదుగా అనే సమాధానం చెప్తారు. ఇక పోతే తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దుపుకుంటారు. ప్రధానంగా గిరిజనుల హక్కులను రక్షించడానికి ఎజన్సీ ప్రాంతంలో (1/70) యాక్ట్, పీసా యాక్ట్ లు ఉన్నాయి. 1/70 యాక్ట్ ప్రకారం ఎజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు భూములు కోనుగోలు చేయరాదు. కొనుగోలు చేసినా ఆ భూములపై హక్కులు లభించవు. అదేవిధంగా గిరిజన ప్రాంతాలలో ఏ పని చేయాలన్నా గిరిజన గ్రామాల తీర్మానం తప్పనిసరి. గిరిజనుల గ్రామసభ తీర్మానాలు లేకుండా ఏలాంటి పనులు చేపట్టరాదని చట్టాలు చెబుతున్నాయి. కానీ ఇవేవీ మాకు పట్టవు అన్నట్లు గిరిజనేతరులు విలాస వంతమైన వాణిజ్య భవనాలు కట్టి లక్షల్లో కిరాయి దండుకుంటున్నారు. వీరి వల్ల అక్కడ వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వచ్చే చిరు వ్యాపారులకు దుకాన కిరాయి లు పెరిగిపోయి వ్యాపారాలు చేసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు.

2లో..

- భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ అక్షరం న్యూస్

# 1/70 ఏజెన్సీ యాక్ట్‌లో బడా బాబుల బహుళ అంతస్తులు

(మొదటి పేజీ తరువాయి)

**నిబంధనలకు వ్యతిరేకంగా రియల్ మాఫియా వేంచర్లు**

1/70 యాక్ట్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులు నివాస స్థలాలు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం అని తెలిసినా కొందరు రియల్టర్ల మాటలు నమ్మి స్థలాలు కొనుగోలు చేసి ఇటు ఇంటి నెంబర్లు రాక అటు పేరు రికార్డులలో మారక మోసపోయామని మధనపడుతున్నారు. చంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలోని అట్టల ఫ్యాక్టరీ వెనుక గల సర్వే నెం. 137/12లో 20. ఎకరాలు 137/13 లో 20 ఎకరాలు, 137/14 లో 20 ఎకరాలు భూమి 1970లో అప్పటి ప్రభుత్వం నిర్వహించిన వేలం ద్వారా కొనుగోలు చేశామని కొందరు చెభుతూ డాక్యుమెంట్ ఆర్వో నెం. 3367/74 తేది 13/9/1974, ఆర్డీఓ కొత్తగూడెం ఫైల్ నేం. 2124/74 3/9/1974 ద్వారా వేలం పాట ప్రభుత్వం నిర్వహించిందని అట్టి వేలం లో మేము కొనుగోలు చేశామని, నాటి నుండి సదరు భూములపై యాజమాన్య హక్కులను కలిగి ఉన్నామని చెభుతూ... అట్టి భూముల అమ్మకాలు చేస్తున్నారు. 1/70 ఏజెన్సీ యాక్ట్ అమలులో ఉన్నా, అప్పటి చుంచుపల్లి గ్రామంలో 1969 తర్వాత గిరిజనేతరులకు వేలం ద్వారా ప్రభుత్వం భూమి ఎలా అప్పగిస్తారన్నా ప్రశ్నకు సమాధానం వారే చెప్పాలి. చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న ఇట్టి భూములను గిరిజనేతరులైన ఒక జిల్లా స్థాయి రాజకీయ నేత మరియు బడా హెూటల్ వ్యాపారి, కొంతమంది మర్వాడి సెట్లు ఈ భూములను 2015లో కొందరు, 2020లో కొనుగోలు చేసి భూమిని చదనుపర్చి ప్లాట్లుగా విభజించి అమ్మకాలు చేస్తున్నారని, ఇందులో దాదాపు వందల కొద్ది ప్లాట్లు అమ్మకాలు కూడా పూర్తై పోయాయని వార్త, ఈ వ్యవహారం పై త్వరలో "అక్షరం" పూర్తి ఆధారాలతో ప్రత్యేక కథనం మీ ముందు ఉంచుతుంది.



# పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



(మొదటి పేజీ తరువాయి)

మిషన్ భగీరథ అధికారులు గ్రామ సందర్శన చేసి, మిషన్ భగీరథ నీటి సరఫరాకు లైన్ ఉన్నచో చర్యలు తీసుకుంటారని, త్రాగునీటి బావి నుండి సురక్షిత నీటి సరఫరా కు చర్యలు చేపడతారని ఆయన అన్నారు. గ్రామస్తులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం చేస్తున్న వారితో గత సంవత్సరం వరి దిగుబడి, వ్యవసాయం లాభసాటిగా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. వరి సాగుతో అంతగా లాభం లేనప్పుడు, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగుకు యోచన చేయాలన్నారు. పంట రుణమాఫీ రాని వారు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని, సమస్య పరిష్కరించి, రుణమాఫీ అందేలా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. గ్రామ రైతు భూక్యా రామరాజుతనకు లక్షన్నర రుణం ఉండగా, రుణమాఫీ కాలేదని కలెక్టర్ దృష్టికి తేగా, కలెక్టర్ వెంటనే జిల్లా వ్యవసాయ అధికారికిఫోన్ ద్వారా వివరాలు తెలిపి వెంటనే చర్యలకై ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలలో పిల్లలు నమోదు లేదని, గ్రామస్థులు చర్చ పెట్టుకొని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మూతపడకుండా చూడాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని, ఉపాధ్యాయులు, సౌకర్యాలు ప్రభుత్వం ద్వారా చేపట్టే బాధ్యత తనదని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా. సుబ్బారావు, మండల ఎంపిడిఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ రామకృష్ణ, వైద్యాధికారులు, అధికారులు తదితరులు ఉన్నారు.





# నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన...



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 29 (అక్షరంన్యూస్): ఖమ్మం:** ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా సుజాతనగర్ మండలంలోని సర్వారం గ్రామానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం సింగభూపాలెం, రాఘవపురం, సుజాతనగర్లలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకుంటారని తెలిపారు. ఆ తర్వాత కొత్తగూడెం (విద్యానగర్) లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారు. తర్వాత కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీ పర్యటన కొనసాగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం 4:30 గంటలకు రామవరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వెళ్లి.. తన భారీ విజయానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతారు. అనంతరం గౌతమ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఎంపీ రఘురాం రెడ్డి సమావేశమవుతారని, కూలీలైన్, న్యూ గొల్లగూడెం లలో 16, 17, 18, 19, 20, 24వ వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారని పేర్కొన్నారు. వారితో ఆత్మీయ సమావేశమవడంతో పాటు.. ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు తెలుసుకుంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. కావున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఎంపీ రఘురాం రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# బజాజ్ ఫైనాన్స్‌లో ఈఎంఐ కట్టలేదని నారపోగు లక్ష్మణరావు అనే వ్యక్తిపై కలెక్షన్ ఉద్యోగి దాడి..



**ఖమ్మం/వైరా ఆగస్టు 29 (అక్షరంన్యూస్):** బజాజ్ ఫైనాన్స్ లో ఈఎంఐ కట్టలేదని నారపోగు లక్ష్మణరావు అనే వ్యక్తిపై ఫైనాన్స్ కలెక్షన్ ఉద్యోగి దాడికి పాల్పడిన ఘటన వైరా మండలంలో చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా వైరా మండలం కెజి సిరిపురం గ్రామానికి చెందిన నారపోగు లక్ష్మణరావు అనే వ్యక్తి బజాజ్ ఫైనాన్స్ లో 15 వేల రూపాయలు విలువైన పరుపు బీరువా కొనుగోలు చేశారు ప్రతినెలా 1100 రూపాయలు చొప్పున కట్టుకుంటూ వస్తున్నారు. ఒక నెల పెండింగ్ ఉండటంతో ఆ నగదును చెల్లించాలంటూ బజాజ్ ఫైనాన్స్ ఉద్యోగి ఉపేందర్ ఇంటికి వెళ్లి కిస్తీ కట్టాలని అని అడిగే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ వివాదంలో ఫైనాన్స్ ఉద్యోగి ఉపేందర్ హెల్మెట్ తో నారపోగు లక్ష్మణరావు పై దాడికి పాల్పడ్డాడు ఈ సంఘటనపై బాధితులు కుటుంబ సభ్యులు వైరా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఎస్ ఐ: బొజ్జ మహేష్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 29/అక్షరం న్యూస్:**పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను గురువారం బాధితునికి అందజేసినట్లు ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ బి మహేష్ తెలిపా రు ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లా రెడ్డి డివిజన్ నాగిరెడ్డిపేట మండల కేంద్రం లోని జప్తి జానకంపల్లి గ్రామానికి చెందిన బండారి కృష్ణంరాజు జూన్ నెల 16వ తేదీ వివో టి 2 ఎక్స్5జి ఐఎం ఈ ఐ 186471 2065717379 నంబరు గల మొబైల్ ను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పోగొట్టుకున్నా డు బాధితుడు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా జూన్ 17వ తేదీ ఫిర్యాదు చేయగా అతని మొబైల్ ఫోన్ ను గుర్తించిదానిని స్వాధీనం చేసుకుని గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టే షన్లో బాధితునికి అప్పగించినట్లు తెలిపా రు మొబైల్ తిరిగి తన చేతికి రావడానికి సిఇఐఆర్ పోర్టల్ చాలా ఉపయోగపడిం దని తిరిగి మొబైల్ ను ఎస్ఐ చేతుల మీ దుగా తీసుకోవడంతో బాధితుడు ఆయన కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపాడు.ం

## ఎమ్మెల్సీ కవితను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటిసి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 29/అక్షరం న్యూస్:** జైలునుంచి బెయిల్ పై వి డుదలైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గు రువారం నాగిరెడ్డిపేట జడ్పీటిసి ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి నందినగర్ లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆ మెకు శుభాకాంక్షలు తెలిపి ఆమె విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 29:**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నిడిగొండ బస్టాండ్ సమీపంలో గురువారం రాత్రి చోటు చేస్తుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంస్టేషనఘన్పూర్ మండలం లోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఎల్లంమట్ల రామచంద్రమూర్తి జనగామ వైపు నుండి స్టేషన్ ఘన్పూర్ వైపు టీవీఎస్ ఎక్సల్ పై వెల్లుతున్నాడు. ఇదే క్రమంలో నర్సంపేట డిపోకు చెందిన సూపర్ లగ్జరీ హైదరాబాదు నుండి నర్సంపేటకు వెళ్లే క్రమంలో రామచంద్రమూర్తి ద్విచక్ర వాహనాన్నిఆర్టీసీ బస్సు ఢీకొడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ సంఘటన స్థలం వద్దకు చేరుకొని గాయాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రూ.79.40 లక్షలతో ఆస్పత్రి ఆధునీకరణ



సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ త్వరలో డయాలసిస్ యూనిట్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని తెలిపారు. ఆసుపత్రిలో మరింత సేవలందించేందుకు నూతన బిల్డింగులు ఇతర సేవల కోసం 10 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా అన్ని సౌకర్యాలు కల్పించడానికి తాను కృషి చేస్తున్నట్లు అదే విధంగా వైద్యులు కూడా ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్.ఎం.ఓ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగిరాల సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, మన్యం వెంకన్న, శనగారాపు శ్రీనివాస్, జకరయ్య, వైఎస్ గిరి, వలపు యాకయ్య, కొంగర అప్పారావు, సత్యనారయణ, ఆదినారాయణ, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి: తిరుమల ప్రసాద్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 29/అక్ష రంన్యూస్:** రైతులు తప్పనిసరిగా పంటల వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ సూ చించారు గురువారం ఎల్లారెడ్డి మండలం వెలుట్లపేట గ్రామపంచాయతీ పరిధిలోని హిమగిరి శివారులో రైతులుపండించిన పంటల వివరాల నమోదు ప్రక్రియను ఆ యన పరిశీలించారు ఈ సందర్భంగా రై తులు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్ర మంలో ఏఈఓ లు ముఖిధ్ సతీష్ రైతులు నీరుడి హనుమాన్లు కర్ణం సాయిలు తదిత రులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలకుఅనుమతి తప్పనిసరి

**- ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ: బొజ్జ మహేష్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 29/అక్ష రంన్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేష్ మండపాలు పం దిట్ల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిస రిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎల్లారెడ్డి పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ స్పష్టం చేశారు ఈ మేరకు గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో డీజే నిర్వాహకులతో ఆయ న కౌన్సిలింగ్ నిర్వహించి ముందస్తు చర్య లో భాగంగా వారిని ఎల్లారెడ్డి తాసిల్దార్ మ హేందర్ కుమార్ ఎదుట బైండోవర్ చేశారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు మండల కేంద్రంలోని పరిసర గ్రామాల గణేష్ మండ పాల నిర్వాహకులు కూడా తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు

